విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 29 జనవరి 2025 8 పేజీలు

ఆన్‌లైన్ ఆటో డ్రైవర్లందరికీ

ఇళ్ల స్థలాలు కేటాయించండి

- కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకిచ్చిన హామీలను నెరవేర్చండి
- ఆన్‌లైన్ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్
- ఆటోలకు అంటించే యూనియన్ స్టిక్కర్లు విడుదల

విశాలాంధ్ర-రాజమండ్రి: సీపీఐ పోరాటాల ఫలితంగా నేటి నుంచి కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయింపులకు మార్గదర్శకాలు విడుదల చేసిందని ఈ నేపథ్యంలో రాజమండ్రిలో ఆన్‌లైన్ ఆటోడ్రైవర్లు అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆన్‌లైన్ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబల్ల సూర్యరావు భవన్‌లో ఆన్‌లైన్ రాపిడ్, ఓలా, ఒబర్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం అధ్యక్షులు కే రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఆటోలకు అంటించే యూనియన్ స్టిక్కర్లను విడుదల చేసి అనంతరం అంటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ఆటో కార్మికులు బతుకు దెరువు కోసం పట్టణాలకు వచ్చారని వీరందరికీ ఒకచోటే రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మధు డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ ▶మిగతా 2లో..

పేదలకు సొంతిల్లు ఇంకెప్పుడు !

రాష్ట్ర ప్రభుత్వానికి డేగా ప్రభాకర్ ప్రశ్న

విశాలాంధ్ర-ఏలూరు: పేదవాడి సొంతింటి కల నిజమయ్యేది ఎప్పుడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు పెంచి ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇంటి స్థలాలు పెంచి ఇవ్వాలంటూ అర్జీల నమోదు కార్యక్రమం ఏలూరు 29వ డివిజన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గొర్లి స్వాతి ఆధ్వర్యంలో జరిగింది. డేగా ప్రభాకర్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పేదవాడికి సొంత ఇల్లు కోసం సీపీఐ అనేక పోరాటాలు చేసిందని, ఏలూరు పరిసర ప్రాంతాలలో కాలనీలు ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు జరిగే అర్జీల నమోదు చేయించి, ఫిబ్రవరి 10న కలెక్టర్‌కు అందజేసే కార్య క్రమాలను జయప్రదం చేయా లని డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా పేదవాడికి సొంత ఇల్లు దక్కడం లేదన్నారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ ▶మిగతా 2లో..

ఇళ్ళ స్థలాలపై ఎన్నికల హామీ నెరవేర్చాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు,గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య తాడేపల్లిగూడెం పట్టణ శాఖల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణం కడకట్ల 28వ వార్డులో ఇళ్ళస్థలాల కోసం అర్జీలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పేదలు సొంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు నెలకు ఐదు, ఆరు వేల రూపా యలు చెల్లించలేక తీవ్ర అవ స్థలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామన్న అన్ని సంక్షేమ పథకాలు కన్నా ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీ ▶మిగతా 2లో..

నిరుద్యోగ యువతను మోసగించిన మోదీ

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-చింతలపూడి: 2014 ఎన్నికల సందర్భంగా తాను అధికారంలోకి వస్తే ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని వాగ్దానం చేసిన మోడీ నిరుద్యోగ యువతను మోసం చేశారని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని పాత చింతలపూడిలో సీపీఐ శాఖ మహాసభ బోడ వజ్రం అధ్యక్షతన ముల్లగిరి నాగేశ్వరరావు గృహంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ సమస్య అలాగే ఉందని విమర్శించారు. ఎన్నికల వాగ్దానం మేరకు ఉద్యోగాలు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ అందులో ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 32 మంది బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తూ అందులో పనిచేస్తున్న ▶మిగతా 2లో..

హెల్మెట్ ధారణ తప్పనిసరి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : హెల్మెట్ ధరించక పోవడం వల్ల ప్రమాదానికి గురై ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రతి ఒక్క ద్విచక్రవాహనం నడిపే వ్యక్తి హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పిలుపు ఇచ్చారు. మంగళవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం, ఎఫ్ సి ఐ గోడౌన్ సమీపం, రాజమహేంద్రవరం వయా సెంట్రల్ జైలు , కంబాల చెరువు, ఆర్యాపురం, పేపర్ మిల్లు, గోదావరి బండ్, డిలక్స్ (శ్యామల) సెంటర్, బై పాస్ రోడ్, బస్ స్టాండ్, తిలక్ రోడ్, ఏ వి అప్పారావు రోడ్, జాతీయ రహదారి సర్వీస్ రోడ్, వయా లాలా చెరువు జంక్షన్ - ఆర్టీఓ కార్యాలయం వరకు చేపట్టిన బైక్ ర్యాలీని డిఎల్ ఎస్ ఏ కార్యదర్శి కే. ప్రకాష్ బాబు , జిల్లా రవాణా అధికారి ఎం. సురేష్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత ▶మిగతా 2లో..

హెల్మెట్ ధరించకపోతే ఉపేక్షించొద్దు

విశాలాంధ్ర-ఏలూరు: వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రవాణాశాఖ ఆధ్వర్యంలో ఏలూరులో చేపట్టిన బైక్ ర్యాలీని స్థానిక పోలీస్ పెట్రోల్ బంకు వద్ద కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెట్రిసెల్వి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. శ్రద్ధ వహించండి అనే ▶మిగతా 2లో..

పశువులకు నట్టల మందు వాడాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పశువుల యజమానులు తప్పనిసరిగా పశువులకు నట్టల మందులను త్రాగించాలని పశు వైద్యాధికారి బి.ఆర్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. మండలంలో రామనుజపురం గ్రామంలో పశు

వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని రైతులు, ఆవులను, గేదెలను, మేకలను, కోళ్లను, తీసుకువచ్చి ఈ వైద్య శిబిరంలో పశు వైద్యాధికారులచే చికిత్స చేయించి, నట్టల నివారణ మందులను పశువులకు తాగించి, గొర్రెలకు, మేకలకు కోళ్లకు వ్యాక్సిన్లను వేసినట్టు శ్రీనివాసన్ తెలిపారు. అనంతరం రైతులకు మందులను పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అడప నాగలక్ష్మి,ఎంపీటీసీ సభ్యుడు సుంకర రాజేష్, వావిలెట్టి రామాంజనేయులు, అడప వెంకట శ్రీను, పశు వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాలకృష్ణకు పద్మభూషణ్ హర్షణీయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సీనియర్ సినీ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం కళల విభాగంలో పద్మ భూషణ్ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందని బాలయ్య బాబు ఫ్యాన్స్ దొడ్డపనేని ఆంజ నేయులు తెలిపారు. కొయ్యలగూడెం

పట్టణంలో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాలకృష్ణకు పద్మ విభూషణ్ అవార్డు రావడంతో కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంచి పెట్టడం జరిగిందని ఆంజనేయులు పేర్కొన్నారు.

గీత కులాలకు మద్యం షాపుల రిజర్వేషన్ నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర-ఏలూరు: గీత కులాలకు కేటాయించిన 14 మద్యం షాపులు రిజర్వేషన్ కోసం నోటిఫికేషన్ జారీ, దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎ. ఆవులయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గం. వరకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరిస్తారని, ఫిబ్రవరి 6వ తేదిన ధరఖాస్తులు పరిశీలన జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 10.గం నుంచి ఏలూరు సురేష్ బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ స్కూల్ ఆడిటోరియంలో లాటరీలు తీసి లైసెన్సులు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.అభ్యర్థులు తమ కుల, నేటివిటీ ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒక షాపునకు ఫీజు రూ. 2 లక్షలు.. ఇది నాన్ - రిఫండబుల్ (తిరిగి ఇవ్వబడదు). ఒక అభ్యర్థి జిల్లాల పరిధిలో కేటాయించిన అన్ని షాపులకు అప్లికేషన్లు వేసుకోవచ్చున్నారు.ఒక అభ్యర్థికి ఒక షాపు మాత్రమే ఇస్తారని,ఒకటి కంటే ఎక్కువ షాపులు వస్తే ఏదో ఒకటి మాత్రమే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ షాపులు లైసెన్స్ గడువు సెప్టెంబర్ 30,2026 వరకు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎన్‌సి సి క్యాడెట్ల ప్రాక్టికల్ పరీక్షలకు 166 మంది

విశాలాంధ్ర - ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19 ఆంధ్రా బెటాలియన్, ఏలూరు వింగ్, ఎన్‌సిసి క్యాడెట్ల కు మంగళ వారం, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు కైకరం హైస్కూల్ నుంచి 64 మంది, గుండుగొలను హై స్కూల్ నుంచి 38 మంది, , నల్లజర్ల ఏ కె ఆర్ జె పాఠశాల నుండి 64 మంది, మొత్తం 166 మంది ఎన్ సిసి క్యాడెట్స్ హాజరయ్యారు. ఎన్‌సిసి ఆఫీసర్లు జి. గవరయ్య, కేజీ భీమేశ్వరరావు, మహబూబ్ వల్లి పాల్గొన్నారు.

ఉపేక్షించొద్దు (1వ పేజీ తరువాయి)

నినాదంతో రోడ్డు భద్రతపై నెలరోజులపాటు ప్రతిరోజు వివిధ రూపాల్లో అవగాహన కలిగించే అంశాలపై రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడాది కాలంలో 595 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 290 మంది మరణానికి గురికాగా మరో 628 మంది క్షతగాత్రులయ్యారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ద్విచక్రవాహనం కలిగిన ప్రతి ఉద్యోగి హెల్మెట్ ధరించి కార్యాలయాలకు హాజరు కావాలని ఇప్పటికే ఆదేశించామన్నారు.ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాప్రాయం నుంచి బయటపడ వచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలతో మరణాలు సంభవిస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు, మాజీ కార్పొరేటర్ చోడే వెంకటరత్నం,ఇన్ చార్జి ఉప రవాణా కమిషనరు కె.ఎస్.ఎం.వి. కృష్ణారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ధారణ తప్పనిసరి (1వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రమాదానికి గురైన వ్యక్తులు యుక్త వయస్సులు ఉంటున్నారని, తలకు దెబ్బతగిలి అచేతనంగా, మంచానికే పరిమితం అయ్యే సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బైక్ పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకుండా బైక్ నడపరాదని విజ్ఞప్తి చేశారు. 2023లో 849 ప్రమాదాలు జరిగితే 329 మంది ప్రాణాలు కోల్పోయారని, 2024లో 728 ప్రమాదాలు జరిగితే 298 ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మోసగించిన మోది (1వ పేజీ తరువాయి)

అనేక వందల మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ 1941వ ప్రాంతంలో చింతలపూడి తాలూకాలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ భూస్వాములకు వ్యతిరేకంగా బంజర భూముల పోరాటం తర్వాత మిగిలిన భూముల పోరాటం జరపడం వల్లే పేదవాడికి భూమి దక్కిందన్నారు. అడవిలోకి వెళ్లే పరిస్థితిలేని సమయంలో అడవి బంజరులు పంచాలని చేసిన పోరాట ఫలితంగా వి ఎస్ ఎస్ లు ఏర్పడ్డాయన్నారు. ఉమ్మడి యాజమాన్యంగా ఉండడం వలన అభివృద్ధి చెందడం లేదని, వివిఎస్ సభ్యులకు వ్యక్తి గతంగా చెట్లు పెంచుకునే అవకాశం కల్పించాల న్నారు. సీపీఐ శాఖ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వరరావు గత మహాసభ నుంచి ఇప్పటివరకు శాఖ చేసిన కార్యక్రమాలను చదివి వినిపించారు. శాఖ సహాయ కార్యదర్శి తోర్లపాటి రాజు పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. పాత చింతలపూడి స్మశాన వాటికకు ప్రహరీ గోడ షెడ్డు నీటి సౌకర్యం కల్పించాలని, గ్రామ ప్రజల మంచినీటి కొరత తీర్చడం కోసం హై లెవెల్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని,పాత చింతలపూడికి వచ్చే ప్రధాన రహదారి మొత్తం గోతుల మయంగా ఉన్నందున బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, తీర్మానించారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ముల్లగిరి నాగేశ్వరావును, సహాయ కార్యదర్శిగా తొర్లపాటి రాజును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ మహాసభకు ముందుగా సిపిఐ జెండాను బోడ వజ్రం ఆవిష్కరించగా గత మహాసభ నుంచి ఈ మహాసభ వరకు అమరులైన కామ్రేడ్స్ కు మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.ఈ మహాసభలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు,మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ, సందేశం ఇచ్చారు.శాఖ సభ్యులు ముల్ల గిరి అలెగ్జాండర్, ముల్ల గిరి లాజరు గట్టు వెంకటేశ్వరరావు, ముల్లగిరి ప్రసాద్,మర్సకట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హామీ నెరవేర్చాలి (1వ పేజీ తరువాయి)

ముఖ్యమైందన్నారు. పేదలు అద్దె ఇళ్లల్లో కాకుండా సొంత ఇళ్లలో వుండే పరిస్తితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని భీమారావు కోరారు. సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్డాది మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఇంకెప్పుడు (1వ పేజీ తరువాయి)

చేశారు. ఏఐటీయూసీ ఏలూరు నగర అధ్యక్షుడు కొంపల్లి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ కార్మికులు అత్యధిక భాగం పేదవారని, సొంతిల్లు లేక వారు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా సమితి సభ్యులు మావూరి విజయ, బళ్ల కనక దుర్గారావు పాల్గొన్నారు.

కేటాయించండి (1వ పేజీ తరువాయి)

ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లకు పిఎఫ్, ఈఎస్ఐ , పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికీ ఆ హామీలు అమలు చేయడం లేదన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు విద్య దీవెన మంజూరు చేస్తామని జీవో నెంబర్ 21, 31 రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి 7 నెలలు గడిచిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు ఆటో డ్రైవర్లందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కే శ్రీనివాస్, ఏఐవైఎఫ్ సిటీ కార్యదర్శి పి. త్రిమూర్తులు, యూనియన్ నాయకులు ఆర్. రవి, శివ , ఆర్. సురేష్ సైమాన్, పీటర్, కె.విజయ, టి. సంతోష్ కుమార్, గణేష్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘ సభ్యులు కొయ్యలగూడెం మండల ఎంపీడీవో కిరణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ

సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ లు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న దారుణ హత్యకు గురయ్యారని, ఆయన హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు సేవలు అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై హత్యలు, కక్ష సాధింపులు, చేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు అంతా భయాందోళనకు గురవుతున్నామని ప్రభుత్వం తమకు రక్షణ కల్పించాలని, దారుణంగా హత్యకు గురైన ఈరన్న కుటుంబాన్ని ఆదుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో రసపుత్ర బాపూజీ,ముమ్మిడి నాగేశ్వరరావు, జొన్నకుటి పాపారావు, వి. రామబద్రం, ఎ. వెంకటలక్ష్మి, బాలానంద స్వామి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి మజిలీ స్థలానికి శ్రమదానం

విశాలాంధ్ర -ఏలూరు: స్థానిక నగరపాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలో హిందూ స్మశాన వాటికలో ఆఖరి మజిలీ ప్రస్థానానికి అనేక అవస్థలు పడుతున్నారు. మరణించిన పార్థివ దేహానికి అంతిమ సంస్కారం చేయడానికి ఇబ్బం దులు పడుతున్న విషయాన్ని గమ నించిన తేదేపా

ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ స్మశాన వాటిక అభివృద్ధికి నడుం బిగించారు.స్థానిక మూడవ డివిజన్‌లో టిడిపి కార్యకర్తలు, పెద్దలతో సంప్రదించి సమస్యను స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బడేటి చంటి యుద్ద ప్రాతిపదికన తన సొంత నిధులు మంజూరు చేసి స్మశాన వాటికలో బోరును అప్పటికప్పుడు నిర్మించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మంగళవారం స్థానిక పెద్దలు, టిడిపి కార్యకర్తలతో కలిసి స్వయంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, స్థానిక పెద్దలు, పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సత్కారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్రస్థాయిలో ఏఈఆర్ఓగా ఉత్తమ అవార్డు అందుకున్న కొయ్యలగూడెం మండల తహసిల్దార్ చెల్లన్న దొరను, జిల్లాస్థాయిలో ఉత్తమ ఆర్ ఐ ఓ అవార్డు అందుకున్న ఆర్ఐ మణిదివ్యను,

మండల సర్పంచుల చాంబర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సర్పంచులంతా కలిసి ఇరువురిని ఘనంగా సత్కరించారు. తమకు ఉత్తమ సేవా అవార్డులు రావడం మండలానికి గర్వకారణం అని సర్పంచుల చాంబర్ అధ్యక్షులు ఏలేటి చిన్న తుక్కయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సర్పంచ్ మద్దిపాటి నాగమణి, కన్నాపురం సర్పంచ్ ఉప్పల పద్మావతి, బయ్యనగూడెం సర్పంచ్ లింగి శెట్టి అనంతలక్ష్మి, దిప్పకాయలపాడు సర్పంచ్ సున్నం శాంతకుమారి, వేదాంతపురం సర్పంచ్ జిటిఎస్ రాజు, ఎర్రంపేట సర్పంచ్ చాపల ఏసురత్నం, బోడిగూడెం సర్పంచ్ కడకట్ల గద్దియ్య, ఎంపీటీసీలు కొండెపాటి చింతయ్య, నారా దేవి అన్నపూర్ణ, ఎం. సీతారత్నం, మాధవన్ పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : విద్యార్థిని, విద్యార్థులు తమ మోటారు బైకులను నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావు విద్యార్థులకు సూచించారు.

మంగళవారం జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థి అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులు డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ వాడరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ ప్రమాదకరమని, ఆయన సూచించారు, స్కూలు, కాలేజీ బస్సులు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి, ఓవర్ స్పీడ్ నడపకుండా విద్యార్థులు గమ్యానికి చేర్చాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్, గగరిన్, ఎఎస్పి తేజ, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్. హనుమ లక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ ఎ. అనురాధ,శ్రీనివాసన్, జి. మావుళ్లు, వైస్ ప్రిన్సిపాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు శిక్షణ

విశాలాంధ్ర- ఉంగుటూరు : గ్రామ అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉంగుటూరు ఎంపీడీవో జీఆర్ మనోజ్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి, 2025-26 వార్షిక ప్రణాళికలు సిద్ధం చేయుట గురించి సర్పంచులు, ఎంపీటీసీలకు శిక్షణ తరగతులను ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి ప్రారంభించారు.

ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ శిక్షణ గ్రామ అభివృద్ధి ఎంతో దోహదపడుతున్నారు. తొలుత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీపీ, ఎంపీడీవో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో మనోజ్, పిఒపిఆర్డి చంద్రశేఖర్, చేబ్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు.

రహదారుల నిర్మాణంలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలోని ఎర్రంపేట గ్రామం నుండి రాజవరం గ్రామ శివారు మూడు పుంతలు వరకు నూతనంగా నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి పను లను మంగళవారం జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరమణ పరిశీలించారు.

ఆర్ అండ్ బి అధికారులతో ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో అలసత్వం వహించకుండా, పనులను చురుకుగా కొనసాగించాలని ,ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా రహదారి నిర్మాణం చేపట్టాలని ఆమె ఆదేశించారు. రోడ్డు పనులు పరిశీలించిన వారిలో తహసీల్దార్ చల్లన్న దొర, ఆర్ఐ మణిదివ్య, రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చినతుక్కయ్య, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

పార్కుగా అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్ది, పార్కుగా అభివృద్ధి చేస్తామని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి సుబ్బారావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఆవరణలో వివిధ పూల మొక్కలు వేసి సుందరంగా తీర్చిదిద్దామన్నారు.

జెసిబితో శుభ్రం చేసి చదును చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఎంపీటీసీ సభ్యులు మనసాల నాగమణి, రాయిలక్ష్మి, నారాయణపురం ఎంపీటీసీ సభ్యురాలు అరివెల్లి మహాలక్ష్మి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినచర్యలు

రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి మొగలి వెంకటేశ్వరరావు, అన్నారు మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి గర్భస్థ పూర్వక - గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష కమిటీ సమావేశం, జిల్లా అడ్వయిజరి కమిటీ సమావేశం వెంక టేశ్వరరావు ఆధ్వర్యంలో వశిష్ఠ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా స్కానింగ్ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసే సమయంలో పుట్టబోయే బిడ్డ లింగ నిర్ధారణ చేసి ఎవరికైనా చెబితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. భాను నాయక్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల ఈ విషయమై రహస్యంగా డెకోయ్ ఆపరేషన్లు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్కానింగ్ సెంటర్లు

అనుమతుల కొరకు, ఒక స్కాన్ సెంటర్ మూసివేతకు అనుమతుల కొరకు సమావేశం చర్చించింది. ప్రతి నెల ప్రోగ్రామ్ అధికారులచే రెగ్యులర్ తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మి, జిల్లా ఎన్.టి.ఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కీర్తి కిరణ్, భీమవరం డి. ఎస్.పి.ఆర్. జి. జయ సూర్య, కమిటీ మెంబర్లు డాక్టర్ ఎం సుబ్బలక్ష్మి, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆవాసాలు కల్పించాలి

విశాలాంధ్ర -భీమవరం: ఇళ్లు, ఇళ్ల పేదలు ఎలా నివసిస్తారని తాము స్థలాలు లేని వారందరికీ ఆవాసాలు కల్పించాలని, ఇళ్ల స్థలాలపై కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు.

కూటమి సర్కారు ఎన్నికల్లో ఇళ్ల స్థలాలపై ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రెండో రోజు సీపీఐ భీమవరం ఏరియా సమితి ఆధ్వర్యంలో గాంధీనగర్, లెప్రసీ కాలనీ తదితర ప్రాంతాల్లో పేదల నుంచి ఇళ్ళ స్థలాల కై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ జగన్ ఇచ్చిన చాలీచాలని ఇళ్ల స్థలాల్లో పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెట్లు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామని కూటమి హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలపై కూటమి సర్కారు స్పందించక పోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు వై.వి.ఆనంద్, ఎం.లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారులను విస్మరిస్తే గుణపాఠం

విశాలాంధ్ర-కామవరపుకోట: ప్రజా సమస్యలతో కూడిన కళారూపాలను రూపొందించి, ప్రదర్శించి ప్రజా సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా కళాకారులను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కాలం లో కేంద్ర ప్రభుత్వం నిష్పాతులైన కవులకు రంగస్థలం కళాకారులకు వివిధ రంగాలలో సామాజిక సేవలు అందించిన వారికి పద్మ అవార్డులను ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నా మని తెలిపారు. కళకే అంకితం చేసిన ప్రజా కళాకారులను పక్కనపెట్టి కమర్షి యల్ కళాకారులకు అగ్ర తాంబూలాన్ని ఇవ్వటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

పంచాయతీల అభివృద్ధిలో ప్రణాళిక ఉండాలి

విశాలాంధ్ర-లింగపాలెం: పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు విధులు నిర్వర్తించాలని అధికారులు తెలిపారు. సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులకు లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ సందర్భంగా వీరికి ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి, ఎంపీడీవో వాణి, మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్ అవగాహన కల్పించారు. పంచాయతీలలో మౌలిక సదుపాయాల కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. తాగునీరు,డ్రైన్లు, రహదారుల నిర్మాణం పూర్తిస్థాయిలో జరగాలని అన్నారు. పంచాయతీల అభివృద్ధిలో ప్రజలను భాగ స్వామ్యం చేయాలని కోరారు. ప్రతి పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు పోటీపడాలని కోరారు.

మానసిక ఒత్తిడికి గురికావద్దు

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి వ్యక్తి మానసిక ఒత్తిడికి గురికాకుండా దురలవాట్లకు దూరంగా ఉండాలని భీమవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ప్రతి చిన్న విషయానికి ఒత్తిడికి గురి కాకుండా దురవాట్లను మానుకునేందుకు అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం ఏరియా ఆసుపత్రి భీమవరం ఓ పి కి వస్తే ఉచితంగా అవసరమైన వారికి మందులు కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. నిద్రలేని, అతినిద్ర, మతిమరుపు, మైగ్రేన్ వంటి తలనొప్పి సమస్యలకు వైద్యం, మానసిక ఒత్తిడి, నిరాశ, ఆత్మహత్యాయత్నం నివారణకు కౌన్సిలింగ్ ఇస్తామని శంకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంతోష్ నాయుడు ,పి కిరణ్మయి, సిహెచ్ఓ జె. విల్సన్ బాబు,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ వీఆర్ఓకు అభినందన

విశాలాంధ్ర- లింగపాలెం: జిల్లాలో ఉత్తమ గ్రామ రెవెన్యూ అధికారిగా కలెక్టర్ వెట్రి సెల్వితో ప్రశంసాపత్రాన్ని తీసుకున్న ఆశన్నగూడెం గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావును తహసిల్దార్ కార్యాలయంలో సన్మానిం చారు.

ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ నజీమ్, డిప్యూటీ తహసిల్దార్ల ప్రసాద్,నాగబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు,రెవెన్యూ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు. వెంకటేశ్వర రావు సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. రెవెన్యూ గ్రామ అధికారుల సంఘ నాయకులు శ్రీనివాస్, గోపి, రంగారావు, లక్ష్మీనారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
శ్రీనివాసరావు బాణాల (రుణగ్రహీత), హైమావతి బాణాల (సహ-రుణగ్రహీత) LP0000000014884 LP0000000053493	18-డిసెంబరు-24 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జిలతో 09-డిసెంబరు-24 నాటికి రూ.653106/- & రూ.225751/-	ఆర్.ఎస్.నం. 64/4, డోర్ నెం 5-237, ఏలూరు రోడ్, వాటర్ ట్యాంక్ దగ్గర అప్పనవీడు గ్రామం మరియు పంచాయతీ, అప్పనవీడు, పెదపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-521105 ప్లాట్/నిర్మిత ప్రదేశం కొలత. 33.33 చదరపు అ॥లు/మీ. హద్దులు: ఉత్తర- బాణాల సుబ్రహ్మణ్యం స్థలం, దక్షిణం: జీఎన్‌టి రోడ్, తూర్పు: బాణాలసుబ్రహ్మణ్యం స్థలం, పడమర: బాణాలసుబ్రహ్మణ్యం స్థలం

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 29.01.2025
ప్రదేశము: పశ్చిమగోదావరి

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

కారుణ్య నియామకాల్లో పశ్చిమ ప్రథమస్థానం

జడ్పీ ఛైర్మన్ గంటా పద్మశ్రీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగస్తుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో నిర్ణీత సమయంలో కారుణ్య నియామకాల ద్వారా 55 మందిని ఒకేసారి నియమించడం ద్వారా రాష్ట్ర చరిత్రలోనే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ గంటా పద్మశ్రీ చెప్పారు. ఉద్యోగులు అకస్మాత్తుగా మరణించడం వలన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉపాధి కల్పనలో భాగంగా మంగళవారం ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో వివిధ క్యాడర్ల కింద 55 మందికి ఒకేసారి కారుణ్య నియామక ఉద్యోగ పత్రాలను జడ్పీ ఛైర్మన్ పద్మశ్రీ అందజేశారు. వీరిలో కారుణ్య నియామకం ద్వారా 19 మందిని జూనియర్ సహాయకులుగా, 30 మందిని టైపిస్టుగా, మరో 6 గురుని ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించినట్లు జడ్పీ ఛైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న రికార్డు అసిస్టెంట్ /ల్యాబ్/లైబ్రరీ అసిస్టెంట్ల పదోన్నతులు కల్పించామన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల పిల్లలకు జాబితాను సిద్ధం చేసి ఎప్పటికప్పుడు కారుణ్య నియామకం ద్వారా భర్తీచేయడం జరుగుతుందన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులను భర్తీ చేయడం ద్వారా ఉద్యోగులు మరింత ఉత్సాహంతో తమ విధులు నిర్వర్తించ గలుగుతారని భావిస్తున్నానన్నారు. ఇక ముందు కూడా ఖాళీలు ఏర్పడిన వెంటనే పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్రంలోనే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతానని జెడ్పీ ఛైర్మన్ పద్మశ్రీ స్పష్టం చేశారు. 10 మందిని ఆఫీస్ సబార్డినేట్ నుండి రికార్డు అసిస్టెంట్ /ల్యాబ్/లైబ్రరీ అసిస్టెంట్ గా పదోన్నతులు కల్పించారు. 7 గురిని రికార్డు అసిస్టెంట్ /ల్యాబ్/లైబ్రరీ అసిస్టెంట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ గా, 23 మందిని జూనియర్ అసిస్టెంట్/ టైపిస్ట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ గా, 21 మందిని సీనియర్ అసిస్టెంట్ నుంచి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతులు కల్పించామని ఛైర్మన్ పద్మశ్రీ స్పష్టం చేశారు.

భూసార పరీక్షలకనుగుణంగా ఎరువులు వాడాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్కే హబీబ్ రైతులకు సూచించారు. మండలంలోని బొమ్మినంపాడు, కొర్రగుంటపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంట వేసిన రైతులకు పల్లాకు తెగులు నివారణకు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట చలి ఎక్కువ మంచు పడుతుండడం వల్ల బూడిద తెగులు వచ్చేందుకు అనుకూల పరిస్థితులున్నాయన్నారు జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా మినుము వేసిన రైతులకు క్లస్టర్ కు 50 శాతం రాయితీతో మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ జి. వెంకటమణి , ఎ.ఒ. బి. వేణుమాధవ్, సర్పంచులు దారం సుధ, పెరే రామకృష్ణ, ఎంపిటిసిలు , రైతులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం గొప్పతనం తెలుసుకోవాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతి భారతీయుడు తెలుసుకోవాలనే ఉద్దేశంతో మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. యక్షి (హైదరాబాద్) సహకారంతో ఆదివాసి యువ చైతన్య సంఘం ఆధ్వర్యంలో జనవరి 25 నుండి 27 వరకు చాగరపల్లి, పూచిరిలా, చిన్నబుర్రతోగు గ్రామాలలో రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా ఈరోజు అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవిస్తున్న మనం భారత రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సంఘ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మడకం సునీత, కాక రజిని, కారం శారద, రాంబాబు, కళ్యాణి, సాయి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులకు శిక్షణ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: మండల సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారుచేసి మార్గదర్శకాలు సూచిస్తే మండలం అభివృద్ధి పథంలో ఉంటుందని ఎంపీడీవో కే వెంకట లక్ష్మి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ వారీగా అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసి స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ద్వారా నిధులను బట్టి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మండల అభివృద్ధిలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్స పోచమ్మ, జెడ్పీటీసీ మల్లం వసంతరావు ,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పట్టిసంలో ఫిబ్రవరి 25 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-పోలవరం: మహాశివరాత్రి సందర్భంగా పట్టిసం శ్రీవీరేశ్వరస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు విస్తృత సౌకర్యాలు కల్పించే విషయంపై ఈనెల 29వ తేదీ బుధవారం ఉదయం గం. 10లకు పట్టిసం గ్రామసచివాలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవ కమిటీ మొదటి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎం.వి. రమణ తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఫిబ్రవరి 27 వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ దృష్ట్యా సంబంధిత అధికారులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

దగ్గులూరు, గవరపేటలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండల పరిధిలోని దగ్గులూరు, గవరపేట గ్రామాలకు చెందిన రైతు సేవా కేంద్రాల వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పార్వతి మాట్లాడుతూ దాళ్వా సీజన్లో ఈపంట నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.రైతులు తమ చేలలో ఏ వరి రకం సాగు చేస్తున్నారనే విషయాన్ని తప్పకుండా నమోదు చేయించుకోవాలన్నారు.డ్రోన్లు తో పిచికారి చేసుకోవడం వలన ఖర్చు తగ్గడమే కాకుండా సమయం కూడా కలిసి వస్తుందని రైతులకు చెప్పారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి రైతు ఎన్.పి.ఎస్.ఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ ద్వారా మీ పొలంలో ఉన్న పురుగులు, తెగుళ్లను ఫోటోలు తీసి రైతులు పంపిస్తే, సోకిన తెగులును గుర్తించడంతోపాటు, నివారణకు ఏ మందు పిచికారి చేయాలో కూడా సులభంగా రైతులకు సిఫార్సు వస్తుందన్నారు. ప్రస్తుతం వరి చేలలో ఆకులు పసుపు రంగులో కనిపిస్తున్నాయని, ఈ తెగులు నివారణకు పైపాటిగా జింక్ సల్ఫేట్ 1లీటర్ కు, రెండు గ్రాములు చొప్పున వేసి పిచికారి చేయాల్సి ఉంటుందన్నారు. పల్లపు భూములు నీరు పోసటువంటి భూముల్లో కాంప్లెక్స్ ఎరువు 20.20. 0.13 వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవరపేట సర్పంచ్ పాలిమేర వెంకటేశ్వరరావు,ఎంపీటీసీ సాగా సత్యనారాయణ ఏ.డి.ఏ పార్వతి రైతులు పాల్గొన్నారు.

టి నరసాపురం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నారాయణను ఉన్నతాధికారులు మంగళవారం సస్పెండ్ చేశారు. గత నెల 29వ తేదీన తెలుగు దేశం పార్టీ నాయకుడు పెద్దిన చంద్రశేఖర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మరణ ధృవ పత్రం కోసం సచివాలయంలో దరఖాస్తు చేసారు.మరణ ధృవ పత్రం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బొమ్మ ఉన్న ధృవ పత్రాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ ఇచ్చారు.ఈ విషయం తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాలతో కార్యదర్శి లక్ష్మీ నారాయణతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ కుమారిని విధుల నుంచి తొలగించారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ

విశాలాంధ్ర-టి.నరసాపురం: గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఎంపిడీఓ మణి కుమారి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎంపిడీఓ మణి కుమారి అధ్యక్షతన మంగళవారం శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో వార్షిక ప్రణాళికను సిద్ధం చేయడానికి ఒక రోజు మండల స్థాయి శిక్షణకార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయ తీల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.లక్ష్మి, పంచాయతీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, మరియు దీని బ్రాంచ్లలో ఒకటైన హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.సం.54-20-10/1ఎ, ప్లాట్ సం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ సం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	అప్లికేషన్ నం. రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం	ఈ తేదీ నాటికి మొత్తం బకాయి	భౌతిక స్వాధీనత తేదీ
1	1.శ్రీ యాదగిరి నారాయణపురపు, తండ్రి నారాయణపురపు గంగరాజు (రుణగ్రహీత) 2. శ్రీమతి పద్మ నారాయణపురపు (సహ-రుణగ్రహీత) ఆర్/ఓ. డి.నెం. 2-131, ఏపూరు, పెదపాడు, హనుమాన్ జంక్షన్, పశ్చిమ గోదావరిజిల్లా, ఏపి-521105. **రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/ A000000046**	12.04.2024 & రూ.37,98,494/-	06-01-2025. & రూ.40,80,539	27-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి) : పశ్చిమగోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ వట్లూరు పరిధిలు, 137.00 చదరపు గజాలు లేదా 114.55 చదరపు మీటర్ల విస్తీర్ణం.పశ్చిమగోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ వట్లూరు పరిధిలో 137.00 చదరపు గజాలు లేదా 114.55 చదరపు మీటర్ల విస్తీర్ణం. పశ్చిమగోదావరి జిల్లా, వట్లూరు సబ్ డివిజన్, పెదపాడు మండలం, ఏపూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డి.నం.2-203 దగ్గర, ఆర్.ఎస్.నం.151లో ఉన్నఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: జుజ్జువరపు గంగయ్యకు చెందిన భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: కొప్పాక ఏసుకు చెందిన భూమి, దక్షిణం: ఈ ఆస్తి యొక్క ఉమ్మడి దారి, జోగి సాయిబాబు మరియు జుజ్జువరపు గంగయ్య.			
2	1.శ్రీ తెన్నేటి పెదబాబు, (రుణగ్రహీత) 2. శ్రీ తెన్నేటి నాగేశ్వరరావు (సహ-రుణగ్రహీత) **ఆర్/ఓ.** డోర్ నం.1-109/1, సోమరాజు ఇల్లిందలపర్రు గ్రామం, పెనుమంట్ర మండలం, అంగన్‌వాడీ సెంటర్ దగ్గర, ఎస్. ఇల్లిందలపర్రు, పశ్చిమగోదావరి జిల్లా ఎపి-534225. **రుణఖాతా సంఖ్య: No. AP/RAJ/ THRD/A000000534 & CO/CPC/CPOF/A000000379**	16.02.2024 & రూ. 7,62,287/-	16.02.2024 & రూ.7,62,287/-	27-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి) : పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, సోమరాజు ఇల్లిందలపర్రు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, లోని ఆర్.ఎస్.నం. 20/1లో డోర్ నం.1-109/1 ఆధారంగా ఉన్న 98 చదరపు గజాల విస్తీర్ణపు భూమిలో నిర్మించిన గ్రౌండ్‌ఫ్లోర్‌తో ఉన్న ఆర్‌సిసి భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: బి.గావిరెడ్డికి చెందిన స్థలం, ఉత్తరం: సీహెచ్ ఉప్పురయ్యకు చెందిన స్థలం, దక్షిణం: సీహెచ్ వెంకటేశ్వరరావుకు చెందిన స్థలం.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు పైన పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశము : విజయవాడ, తేదీ : 29 జనవరి, 2025 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

లతేంద్రవర్మ ఆదర్శనీయుడు : ఎమ్మెల్యే

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కుల రక్షణకు కృషి

విశాలాంధ్ర-దేవరపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కులను కాపాడటానికి కృషి చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ పేర్కొన్నారు దేవరపల్లిలో మంగళవారం మానవ హక్కుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు నిరుపేద కుటుంబాలకు న్యాయం జరగాలంటే భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేస్తే మానవ హక్కుల ఉల్లంఘన జరగదన్నారు. హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని గ్రామస్థాయిలో అందరికీ తెలిసేటట్టు ప్రచారం జరగాలన్నారు. ముఖ్యంగా బాలికలు అక్రమ రవాణా వ్యక్తిగత దూషణ తదితర అంశాలపై దృష్టి పెట్టి వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. . అంతకుముందు బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తూర్పుగోదావరి జిల్లా మహిళా ప్రొటెక్షన్ సెల్ అధ్యక్షు రాలుగా ఎస్.కె సఫీక(కుమారి)కి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ ప్రొటెక్షన్ సెల్ కార్యదర్శి మహమ్మద్ సలీమా మహిళా మండలి సభ్యులు విద్యార్థులు షేక్ షహనా జోసెఫ్ షేక్ నగీన షేక్ రోషినిపాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: పాడి రైతుల అభివృద్ధికి పశు వైద్య శిబిరం. మంగళవారం మండలంలో గల ఉండేశ్వరపురం, మిర్తిపాడు గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఫణీంద్ర మాట్లాడుతూ జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాడి రైతులు అభివృద్ధి కొరకు ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 110 పశువులకు,250 జీవాలకు చికిత్సలు చేయగా 76 మంది రైతులు లబ్ధి పొందడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలకు మొక్కలు

విశాలాంధ్ర - కడియం : కడియం పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్టు ద్వారా సుమారు రెండు లక్షల రూపాయల విలువైన మెడిసినల్ ప్లాంట్స్, పూల, పండ్ల మొక్కలను మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్ల వెంకన్న మెమోరియల్ బొటానికల్ గార్డెన్, పల్ల వెంకన్న విజిటర్స్ గార్డెన్‌లకు అందించినట్లు పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పల్ల సత్తిబాబు, పల్ల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి పల్ల వెంకన్న చిన్నతనంలో పోలియో బారిన పడి రెండు కాళ్ళు చచ్చుబడిపోయినా కర్ర సాయంతో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ తిరిగి వివిధ రకాల మొక్కలను సేకరించి సేద్యం చేసి కొన్ని వందల ఎకరాల్లో నర్సరీ రంగాన్ని విస్తరింప జేసారన్నారు. భవిష్యత్తులో గార్డెన్‌కు కావాల్సిన అన్ని రకాల మొక్కలను ఉచితంగా అందించి మోడల్ గార్డెన్ గా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టికెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్ల వెంకన్న జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పల్ల వెంకన్న ట్రస్ట్ సభ్యులు పాటంశెట్టి శ్రీనివాస చక్రవర్తి, పల్ల వినయ్ కుమార్, పాటంశెట్టి మైత్రేయ, తాడాల ఆదినారాయణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మౌలిక వసతులతో ఆధునికరించిన ముదునూరి అక్కిరాజు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు ముదునూరి లతేంద్ర వర్మ ఆదర్శప్రాయుడని రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రాజోలు మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల సమీకృత వసతి గృహం విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థులకు ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ.11 లక్షల వ్యయంతో వసతిగృహంలోని రూమ్‌లు, మరుగుదొడ్లు, కారిడార్ అధునీకరణ పనులు చేపట్టారు. వాటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ మంచి మనసు కలిగిన వారు మాత్రమే ఇటువంటి పనులు చేసేందుకు ముందుకు వస్తారని, కోట్ల రూపాయలు ఉన్న సాయం చేయాలని దృక్పథం లేని వారు ఉన్నటువంటి సమాజంలో లతేంద్రవర్మ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని ఎమ్మెల్యే వివరించారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం దుశ్శాలువాతో లతేంద్రవర్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనువాస్, డిసి చైర్మన్ పినిశెట్టి బుజ్జి, మలికిపురం ఎంపిపి మేడిచర్ల సత్యవాణి, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, చాగంటి

స్వామి, కాశిన రామకృష్ణ, గెద్దం బాల శేఖర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నార్త్‌జోన్ డిఎస్పీ శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, కేసులు పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యా సంస్థలలో గంజాయి, మత్తు పదార్థాలు వాడకం చాలా ప్రమాదకరం అని అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిత్యం నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఐ సత్య కిషోర్, ఎస్ ఐ రామ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ సువర్ణవేణికి జాతీయ పురస్కారాలు

విశాలాంధ్ర - కడియం : కడియం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న డాక్టర్ బూసి సువర్ణవేణికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ బెస్ట్ టీచర్ అవార్డు' అలాగే 'గౌరవ డాక్టరేట్'లు దక్కాయి. భారత ప్రభుత్వనీతి అయోగ్ ఆమోదం పొందిన 'మనం ఫౌండేషన్' 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ త్యాగరాయ గాన సభ నందు సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన అవార్డుల ప్రధానోత్సవంలో సువర్ణవేణి జాతీయ పురస్కారాలు అందుకున్నారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్ వేణుగోపాలాచారి, జాతీయ బిసి వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణయ్య, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ లైన్ బాబు తదితర పలువురు ప్రముఖుల సమక్షంలో సువర్ణ వేణి పురస్కారాలు స్వీకరించారు.

ఈవ్ టీజింగ్‌పై కఠిన చర్యలు : ఎస్సై

విశాలాంధ్ర - పిఠాపురం : ఈవ్ టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవమని పిఠాపురం పట్టణ ఎస్ఐ వి మణికుమార్ అన్నారు. మంగళవారం పిఠాపురం పట్టణంలోని స్థానిక ఆర్ఆర్‌బిఎ హెచ్ఆర్ జూనియర్ కాలేజ్ వద్ద పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ , పిఠాపురం పట్టణ ఎస్ఐలు వి మణికుమార్ వారి సిబ్బందితో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహన తనిఖీలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పత్రాలు లేనటువంటి వాహనాలని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. కాలేజీలు, స్కూల్స్ వదిలే సమయంలో ఈవ్ టీజింగ్ జరగకుండా ప్రతి స్కూలు, కాలేజీల వద్ద పోలీస్ సిబ్బందిని నియమించామన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ సం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
అరుణ యాసరాపు (రుణగ్రహీత), వైవి మల్లికార్జునరావు (సహ-రుణగ్రహీత) HL0000000008656	28-డిసెంబరు-24 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జిలతో 28-డిసెంబరు-24 నాటికి రూ.2976825/-	ఆంధ్రప్రదేశ్-533004, కాకినాడ (అర్బన్), గాంధీ విగ్రహానికి సమీపంలో , కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ , కాకినాడ, పుర్లవారి వీధి, మల్లాయ అగ్రహారం, గాంధీనగర్ వద్ద, బ్లాక్ నం.బి, వార్డ్ నం.2, ఆర్.ఎస్.నం. 53/1, డి.నం. 8-2-15/1, ఫ్లాట్ నం.టి-1, మూడవ మరియు నాల్గవ అంతస్తు (డూప్లెక్స్) కాత్యాయని ఎన్‌క్లేవ్, 307.50 చదరపు గజాలు లేదా 257.10 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం. హద్దులు: ఉత్తరం: పుల్లవారి వీధి, దక్షిణం: డా.చలపతిరావుకు చెందిన ఆస్తి, తూర్పు: వల్లు సత్య శ్రీనివాస్, వల్లు ప్రభాకరరావు మరియు వల్లు శివప్రసాద్‌కు చెందిన ఆస్తి, పడమర: వల్లు చిట్టెమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 29.01.2025
ప్రదేశము: కాకినాడ

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రిజిస్టర్డ్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా, రీజనల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఏ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత'లను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	1. శ్రీ సన్నీ ఆశీర్వాదం గుండే ... రుణగ్రహీత.2. మిస్టర్ కస్తూరి గుండే...సహ-రుణగ్రహీత. 3. శ్రీ కృపా ఆశీర్వాదం గుండే ...సహ-రుణగ్రహీత. 4. శ్రీ డేవిడ్ ఆశీర్వాదం గుండే ...సహ-రుణగ్రహీత. అందరి నివాసం: ఆర్/ఓ. డి.నం.7డి-8-19, పిఐఎల్ హౌస్‌పేట, తూర్పువీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ - 534001. **లోన్ అక్కౌంట్ నం: AP/VWD/ELRU/A000000056**	26-09-2024 & 7,35,423/- (ఏడు లక్షల ముప్పైఐదు వేల నాలుగు వందల ఇరవైమూడు రూపాయలు మాత్రమే)	24-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, ఈస్ట్ స్ట్రీట్, ఎఫ్ఐఎల్ హౌస్‌పేట్ ప్రాంతంలో ఉన్నది. టి.ఎస్.నం.1717, డోర్ నం: 7డి-2-(13679), ప్రస్తుత డోర్ నం: 7డి-8-19, అసెస్‌మెంట్ నం: 1075000866, రెవిన్యూ వార్డ్ నం:9లో ఆర్‌సిసి పైకప్పు నిర్మాణాలతో 61-0-0 చదరపు గజాలు లేదా 51-0-0 చదరపుమీటర్ల స్థల విస్తీర్ణం. తూర్పు: గుండే దానియేలు ఆశీర్వాదం ఇంటి ఆస్తి, దక్షిణం: సిసి రోడ్డు, పడమర: గుండే పాల్ ఆశీర్వాదం ఇంటి ఆస్తి, ఉత్తరం: పోలిమెట్ల ఏసుపాదం ఇంటి ఆస్తి.		
2	1. శ్రీమతి వెంకటలక్ష్మి విల్లూరి ... రుణగ్రహీత, 2. శ్రీ గణేష్ విల్లూరి, ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ.డోర్ నెం-2-10, మగటపల్లి,మామిడికుదురు మండలం, దుర్గగుడి దగ్గర, అర్బన్, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఏపి-533248. **రుణఖాతా సంఖ్య: AP/RAJ/AMLP/A000000126.**	02-11-2024 & రూ.9,62,515/- (తొమ్మిది లక్షల అరవైరెండు వేల ఐదుపందల పదిహేను రూపాయలు మాత్రమే)	24-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : 06-03-1999 తేదీన రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ కింద కవర్ చేయబడిన ఆస్తి: డాక్యుమెంట్ నం. 199/199, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పుగోదావరి జిల్లా, మామిడికుదురు సబ్-రిజిస్ట్రీ, మగటపల్లి గ్రామ పంచాయతీ, మగటపల్లి గ్రామం, జిరాయితీ డ్రై, ఆర్.ఎస్.నెం. 128/4 మొత్తంగా ఎసి.0-54 సెంట్ల నుంచి ఎసి. 0- 1/2 సెంట్లకు సమానమైన 24.2 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం, దగ్గరి డోర్ నెం.2-5 సరిహద్దులు: తూర్పు: విల్లూరి ధనరాజు ఇంటి గోడ దక్షిణం:ఆర్.ఎస్.నెం.127/1లో వర్దనపు వెంకటరెడ్డి కుమార్తె భూమి, పశ్చిమం: క్లెయిమ్ చేసినవారి భూమి (గతంలో కొనుగోలు చేసినది) ఉత్తరం: ఈ ఆర్ఎస్ నం.లో అన్ని ప్రాథమిక హక్కులతో గెద్దం రాజేశ్వరి భూమి. **06-05-1993 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ కింద ఉన్న ఆస్తి:** డాక్యుమెంట్ నెం. 357/1998 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పుగోదావరి జిల్లా, మామిడికుదురు సబ్-రిజిస్ట్రీ, మగటపల్లి గ్రామ పంచాయతీ, మగటపల్లి గ్రామం, జిరాయితీ డ్రై, ఆర్.ఎస్.నెం. 128/4 దక్షిణాన ఈశాన్య మూలలో పూర్తి మొత్తంగా ఎసి. 0-54 సెంట్ల నుండి 158 చదరపు గజాలకు సమానమైన 0-3 1/4 సెంట్ల విస్తీర్ణం (ప్రస్తుత డోర్ నెం. 2-69/1 ఉనికిలో ఉంది) సరిహద్దులు: తూర్పు: విల్లూరి ధనరాజు భూమి, దక్షిణం: వర్దనపువెంకటరెడ్డి భూమి పశ్చిమం: నీటిపారుదల కాలువ, ఉత్తరం: అన్ని ప్రాథమిక హక్కులతో పాటు ఈ ఆర్.ఎస్.నం.లో గెద్దం రాజేశ్వరి భూమి.		
3	1. వెంకట వంశీకృష్ణ అంగార ... రుణగ్రహీత, 2. శ్రీమతి లక్ష్మీ స్వేత అంగార....సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. హెచ్. నెం.2-135, గ్రంథాలయం వీధి, పోలమూరు, అనపర్తి రూరల్, రాజమండ్రి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-533342 **రుణఖాతా సంఖ్య: AP/RAJ/RJDR/A000000064**	02-11-2024 & రూ.25,91,304/-(ఇరవై ఐదులక్షల తొంభై ఒక్కవేల మూడు పందల నాలుగు రూపాయలు మాత్రమే)	27-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి సబ్ రిజిస్ట్రార్, అనపర్తి మండలం, పొలమూరు గ్రామ పంచాయతీ, పొలమూరు, ఆర్.ఎస్.నం. 203/5-2వ బ్లాక్; డోర్ నంబర్ 2-135; పాత డోర్ నం. 2-126; కొత్త డోర్ నం 2-138; అసెస్‌మెంట్ నం. 433; ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, 2 బిట్లను కలిగి ఉంటుంది. 1వ బిట్ (పెంకుటిల్లు మరియు స్థలం) సరిహద్దులు:- తూర్పు : బుధవారపు ఇంద్ర ఇంటి గోడ 50'-03" దక్షిణం : సత్తి సుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్ రెడ్డి కాంపౌండ్ గోడ 34'-06" పడమర : మందన గోపాల స్వామి ఆలయ కాంపౌండ్ వాల్ 49'-0" ఉత్తరం : కొంతవరకు 2వ బిట్, కొంత వరకు మెయిన్ రోడ్ -35'-0" విస్తీర్ణం : 192 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి పైకప్పు ఇల్లు. 2వ బిట్‌లో ఉన్న ఇల్లు: తూర్పు: ప్రధాన రహదారి 04'-00" దక్షిణం: 1వ బిట్ 11' 06" పశ్చిమం: మదన గోపాల స్వామి ఆలయ కాంపౌండ్ వాల్, అదే విస్తీర్ణం మేరకు స్థలం 06'-00; ఉత్తరం: మెయిన్ రోడ్డు 12'-00" విస్తీర్ణం: 7చదరపు గజాలు. మొత్తం విస్తీర్ణం: 199 చదరపు గజాలు.		

తేదీ : 29.01.2025, ప్రదేశము : తూర్పుగోదావరి

సం/-(అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిరోద్యోగ యువతకి ఉపాధి కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర - రాజానగరం : నిరోద్యోగ యువతకి ఉపాధి కల్పనే లక్ష్యంగా తమ సంస్థ ముందుకు వెళు తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్లేస్మెంట్ అధికారి ప్రియ, జిల్లా ఉపాధి కల్పన సంస్థ జెఈ.రాజకుమార్ అన్నారు. మండల కేంద్రమైన రాజానగరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని స్కిల్ హబ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు మూడు కంపెనీలు పాల్గొన్నాయన్నారు. మొత్తం 59 మంది నిరుద్యోగ యువత జాబ్ మేళకు హాజరుకాగ వారిలో 31 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ గణేష్,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు చట్టాలు

విశాలాంధ్ర - రాజానగరం : మహిళల రక్షణకు అనేక చట్టాలు అమలులో ఉన్నాయని జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు అన్నారు. మండల కేంద్రమైన రాజానగరం లోని ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం నందు జాతీయా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'విధాన్ సే సమాధాన్' అనే అంశంపై మహిళా న్యాయ విజ్ఞాన సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అటు ప్రభుత్వాలు,ఇటు స్వచ్ఛంద సంస్థలు అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాది బి.పద్మావతి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, లైంగిక వేధింపుల పట్ల ఎవరో ఏదో అనుకుంటారన్న భయాన్ని విడిచి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.ఎఫ్ఐఆర్ ఏ విధంగా వ్రాయాలి,అలాగే సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. న్యాయవాది వి.సుజాత మాట్లాడుతూ సమాజంలో మహిళలు మీద జరుగుతున్న నేరాలు పై గృహహింస చట్టం,వరకట్న చట్టం, మానవ అక్రమ చట్టం, సమాన పనికి సమాన వేతనం చట్టం పై అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత జిల్లా అధికారిణి విజయ కుమారి, సీడీపీవో టీ.నాగమణి, ఏసీడీపీవో టి.కనకవల్లి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.దుర్గా, వివిధ వర్గాలకు చెందిన మహిళలు,చిరు వ్యాపారులు,కూలీలు పాల్గొన్నారు.

ఉచిత దర్శనంకు శఠగోపం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ సర్పవరం పంచాయతీ పరిధిలో 5వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ భావ నారాయణస్వామి దేవాలయంలో ఎండోమెంట్ సిబ్బంది ఉచిత దర్శనానికి శఠకోపం పెట్టి, భక్తులపై భారంపడే విధంగా టిక్కెట్ రూపంలో సామాన్య దర్శనానికి సైతం రుసుం వసూలు చేస్తూ పలు విమర్శలకు ఆస్కారం కల్పిస్తున్నారు. రానున్న మాఘమాసానికి సంబంధించి భక్తుల నుంచి ఆదాయం దండుకోవాలని ఉద్దేశంతో పది రూపాయలు, రూ.15లు చొప్పున టిక్కెట్ పెట్టి భక్తులపై భారం మోపుతున్నారు. ఈ

తంతుపై భక్తుల నుంచి సర్వత్ర విమర్శలు వినబడుతున్నాయి. భక్తులు మాఘమాసంలో ఉచిత దర్శనంతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకోవడం పరిపాటి. అధికారులు ఎండోమెంట్ ఆదేశాలను తుంగలో తొక్కి దర్శనాలకు, హారతికి డబ్బులు వసూలు చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ఈ విషయమై కొందరు భక్తులు నిలదీయగా ఆలయానికి సంబంధించిన గోశాలలో ఆవులకు దాన కొనేందుకు ఈ డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని అక్కడున్న సిబ్బంది దురుసు సమాధానం చెబుతున్నారు. ఇందులో వింత ఏమిటంటే ఆలయానికి సంబంధించిన గోశాలలో ఆవులే లేవని, దాన ఎవరికి పెడతారని భక్తులు విమర్శిస్తున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణం విచారణ జరిపించి భక్తుల మనోభావాలను గౌరవించి భక్తులకు ఉచిత దర్శనాలు కల్పించాలని కోరుతున్నారు.

నేడు పెన్షన్ల తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం: నేడు ప్రత్యేక వైద్య బృందాలచే పెన్షన్ తనిఖీలు జరుగుతాయని ఎంపిడిఓ ఎమ్ భారతి అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు నేడు మండల వ్యాప్తంగా బెడ్ రిడెన్ పెన్షన్ లబ్ధిదారుల పరిశీలన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండు వైద్య బృందాలు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 15 సచివలయాల పరిధిలో 34 మంది లబ్ధిదారులను వైద్యులు వారి ఇంటి వద్దే వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. ఈ తనిఖీలో వైద్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారులు వారికి సహకరించాలని కోరారు.

వైభవంగా రావులమ్మ సంబరం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి శెట్టిబలిజిపేట సంబరాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. శెట్టిబలిజిపేట రామాలయం వద్ద మొదలై గ్రామంలో పురవీధుల తిరుగుతూ ఆర్టీసి కాంప్లెక్స్ నుంచి వెనుకకు మళ్ళీ రాత్రికి రామాలయానికి చేరుకుంది. ఈ సంబరం గత 75 సంవత్సరాలు నుంచి తమ పూర్వీకుల ఆనవాయితీగా వస్తుందనీ కాలనీవాసులు తెలిపారు. ఈ సంబర మహోత్సవంలో గరగ నృత్యాలు, శక్తి వేషాలు, వాహనాలపై అమ్మవారు, వేంకటేశ్వరస్వామి వేషాలు ఆకట్టుకున్నాయి.

లేటరైట్ నిక్షేపాలు విద్యార్థుల సందర్శన

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయంలోని సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం విద్యార్థులు డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ మార్గదర్శకత్వంలో జియోలాజికల్ ఫీల్డ్ ట్రిప్ను ప్రారంభించినట్లు విభాగాధిపతి డా బి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలోని ముఖ్య మైన భౌగోళిక నిర్మాణాలను అన్వేషించడంపై ఈ పర్యటన దృష్టి సారించింది. విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతం రామేశంపేటలోని లేటరైట్ నిక్షేపాలు సందర్శించారు, అక్కడ వారు లేటరైట్ ఏర్పడటానికి దారితీసే భూగర్భ ప్రక్రియలు, దాని ఇంజనీరింగ్ ప్రాముఖ్యత అధ్యయనం చేశారు. వారు గౌరీపట్నంలో బసాల్ట్, సున్నపురాయి నిర్మాణాలను సందర్శించారు. ఈ విద్యా యాత్ర విద్యార్థులకు తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ-ప్రపంచ భౌగోళిక నిర్మాణాలతో అనుసంధానం చడానికి విలువైన అవకాశాన్ని అందిస్తుందని, విద్యార్థులకు ఈ రంగంలో వారి జ్ఞానాన్ని మెరుగుపరు స్తుందని డా రామ్మోహన్రెడ్డి అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ తన విద్యార్థులకు ప్రాక్టికల్ ఎక్స్పోజర్, సంపూర్ణ అభ్యా సాన్ని నిర్ధారించడానికి తన పాఠ్యాం శాల్లో కీలకమైన భాగంగా ఇటువంటి క్షేత్ర సందర్శ నకి ప్రాధాన్యతనిస్తూ ఉంది. ఈ కార్యక్రమా నికి ప్రో శివకుమార్, డా సుమన్ కుమార్ కో- ఆర్డినేటర్లుగా వ్యవహరించి విద్యార్థులకు చక్కని దిశానిర్దేశం చేశారు.

ఆదిత్యలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విద్యా ప్రాంగణం సూరంపాలెంలక్ష మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ లక్ష్మీరాజ్యం మేడం, ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో డా శేషారెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ నల్లమిల్లి లక్ష్మీరాజ్యం జన్మదినం మంగళవారం (ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం-ఫౌండర్స్-డే) సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారన్నారు. 1350 మంది సిబ్బంది, విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులలో సమాజ సేవా భావం కలిగించేందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులచే ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాలో గల ప్రముఖ బ్లడ్ బ్యాంక్ కాకినాడ

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రులు పాటు కాకినాడలోని అక్షయ వాలంటరీ బ్లడ్ బ్యాంక్, రోటరీ, ఇండియన్ రెడ్ క్రాస్, యువసేన బ్లడ్ బ్యాంక్, మరియు రాజమండ్రిలోని విజయశ్రీ, వైఎస్ఆర్ జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంక్ రాజమండ్రి, రోటరీ బ్లడ్ బ్యాంక్ పెద్దాపురం వారు రక్తాన్ని సేకరించటం జరిగింది అని సతీష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా యజమాన్యం ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాల పట్ల బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్, డా ఆదిరెడ్డి రమేష్, డా కె రవిశంకర్, డా డి సతీష్ కుమార్, ఎస్టివిఎస్ కుమార్, వివిధ విభాగాల డీన్లు, వివిధ బ్లడ్ బ్యాంకుల ప్రతినిధులు డాక్టర్లు మరియు వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రాణ రక్షణకు హెల్మెట్

విశాలాంధ్ర - కాకినాడ : రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా, మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా జి బిందు మాధవ్, IPS హెల్మెట్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని, హెల్మెట్ యొక్క ఆవశ్యకతను ఈ ర్యాలీ జిల్లా కార్యాలయం నందు ప్రారంభమై భానుగుడి జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా మసీద్ సెంటర్, బాలాజీ చెరువు సెంటర్, జెడ్పి జంక్షన్, నూకాలమ్మ తల్లిగుడి, భానుగుడి జంక్షన్ నుంచి జిల్లా కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపిఎస్, జిల్లా ట్రాన్స్పోర్టు కమిషనర్ శ్రీధర్ ఒకే వాహనంపై హెల్మెట్ ధరించి ప్రయాణించారు. ఈ ర్యాలీలో కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీని ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ రామారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాంతి భద్రతల సిబ్బంది, పోలీస్ ట్రాఫిక్ సిబ్బంది, ఎన్హెచ్ఏఐ సిబ్బంది, మహిళా రక్షక్, డాక్టర్లు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు, ద్విచక్ర వాహనదారులు సుమారు 400 మంది ర్యాలీలో పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటిన్లో పేదలకు అన్నదానం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ సహకారంతో నిర్వహించిన క్యాంటీన్లో జనసైనికులు పేదలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు రాజానాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, అంకం ఓం, గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, రాపేటి చిట్టిబాబు పాల్గొన్నారు.

స్కేటింగ్ విజేతకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర - కాకినాడ మైసూర్లో 2024-డిసెంబర్ 10న జరిగిన 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్లో రజిత పతక విజేత అయిన తూరంగి అల్లూరి సీతారా మరాజు కాలనీ నివాసి అరదాడి మహీధర రాజ్కుమార్ను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలీ తమ ఛాంబర్లో రజిత పతకంతో అభినందించారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ రాజ్ కుమార్ జాతీయ స్థాయిలో మరింతగా రాణించాలని ఆశీర్వదించారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి బి శ్రీనివాసరావు, తూరంగి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, విజేత తండ్రి అరదాడి సత్తిబాబు, అల్లూరి సీతారామరాజు కాలనీ నివాసి చింతపల్లి అజయ్ కుమార్, కురుపూడి వీరబాబులు విజేత రాజ్ కుమార్కు అభినందనలు తెలిపారు.

ఫ్యాషన్ టూర్ బ్లెండర్స్‌తో నూతన ఫ్యాషన్ ఆవిష్కరణలు

విశాలాంధ్ర-రాజమండ్రి: ఫ్యాషన్ టూర్ బ్లెండర్స్‌తో నూతన ఫ్యాషన్ ఆవిష్కరణలు జరుపుతూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఇప్పటి వరకు తమ అత్యంత గొప్ప ఎడిషన్‌ను విడుదల చేసింది. ఫ్యాషన్ కేవలం ప్రారంభం మాత్రమే అయిన 'ద వన్ అండ్ వోల్లీ' ప్రపంచాన్ని సృష్టిస్తుంది. ఈ టూర్ యొక్క 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా మారిన ఆధునికమైన అవతారాన్ని విడుదల చేస్తుంది. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్, స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌డిసిఐ)తో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన, ప్రలోభపరిచే సారాంశాన్ని భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన, భారతదేశంలో అత్యంతగా కోరుకునే స్టైల్ దిగ్గజాలు కొంతమందితో కలిసి సంబరం చేస్తోంది. ప్రతి నగరంలో, టూర్ విలక్షణమైన వ్యాఖ్యానాలు సృష్టిస్తుంది, తమ దిగ్గజపు ప్రపంచం యొక్క విలక్షణమైన వ్యాఖ్యానాలను చూపిస్తోంది. భారతదేశపు ఒక నిజమైన ఫ్యాషన్ దిగ్గజం, రోహిత్ బల్ తన కళాత్మ కమైన ప్రతిభను మళ్లీ గుర్తు చేసుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా తనకు సన్నిహితంగా ఉన్న ఫ్యాషన్, బాలీవుడ్, మీడియా, వ్యాపార రంగాలకు చెందిన 70 మందికి పైగా ప్రముఖ వ్యక్తులతో కలిసి తన కళాత్మక ప్రతిభను గుర్తు చేసుకునే అద్భుతమైన సంబరంతో ఇది గురుగ్రామ్‌లో ప్రారంభమవుతుంది.

ఉత్పత్తి మైలురాయికి చేరిన అరుణ్ ఐస్ క్రీమ్స్

విశాలాంధ్ర/రాజమండ్రి: హట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటీలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అధునాతన పరికరాలను కలిగి ఉంద న్నారు. హట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్.జి.చంద్రమోగన్ ఉత్పత్తి మైలురా యిని చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోవింద పూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలి గామన్నారు.

రైతు సంఘాలకు ప్రభుత్వం 80శాతం రాయితీ

విశాలాంధ్ర - గండేపల్లి: గండేపల్లి మండలం యల్లమిల్లి, గండేపల్లి గ్రామాల్లో మంగళవారం మండలం వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సాగు రంగంలో పురుగు, తెగులు మందులు పిచికారీ కొరకు కూలీలు కొరత నివారించేందుకు ప్రభుత్వం కిసాన్ డ్రోన్‌లు రైతు సంఘాలకు 80 శాతం రాయితీపై అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ ఏ ఉదయ్, వివిఎ అంజలి, నాయకులు యరమాటి కాశి, భాస్కరరావు, రైతులు పాల్గొన్నారు.

అభినందన వేదికలు విజయానికి సోపానాలు : సుద్దాల

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థులు అభ్యుదయం కోసం ఏర్పాటు చేసిన ఇటువంటి అభినందన వేదికల్లో కొడుతున్న కరతాళ ధ్వనులు(చప్పట్లు)రేపటి విజయానికి సోపానాలు కావాలని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ స్కూల్ నందు విద్యాసంస్థల డైరెక్టర్ విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మొబైల్స్ వాడకం ఎక్కువగా ఉందని,వాటిని అనవసరం మేరకు వినియోగించవద్దని, వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. తల్లి నవమాసాలు మోసి మనకు జన్మనిస్తే, తండ్రి తన గుండెలపై మోస్తూ మనల్ని ప్రయోజకులను చేయడం జరుగుతుందని అందుకే పిల్లలు నిరంతరం తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. విద్యా సంస్థల డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ అశోక్ తేజ చెప్పిన ప్రతీ మాట అక్షర సత్యాలని,వాటిని తాను సైతం అంగీకరిస్తున్నమనీ, అలానే ప్రతీ ఒక్కరు పాటించాలని కోరారు. సుద్దాల వంటి గొప్ప రచయిత మా పాఠశాలకు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులకి ఏర్పాటు చేసిన విద్య, క్విజ్, ఆటలపోటీలు, పోటీ పరీక్షల్లో విజేతలకు సుద్దాల అశోక్ తేజ చేతులు మీదుగా ప్రధానం చేశారు. అనంతరం అతిధులను విద్యాసంస్థల డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తదితరులు ఘనంగా సత్కరించారు. సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవివిఎస్ మూర్తి, మేనేజర్ ఏఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ విమల ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడు అనుమానాస్పద మృతిపై బంధువుల ఆందోళన

విశాలాంధ్ర - రాజోలు : తాటిపాక గ్రామానికి చెందిన గుమ్మడి కుమార్ స్వామి (28) అనే యువకుడిని కొంతమంది వ్యక్తులు కొట్టి చంపి మంచినీటి చెర్వులో పడవేశారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే తాటిపాక గ్రామానికి చెందిన కుమార్ స్వామి హైదరాబాదులో ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి తాటిపాక వచ్చాడు. అతని కుటుంబ సభ్యులు తిరిగి హైదరాబాద్ వెళ్లిపోగా కుమార్ స్వామి ఇంటి వద్ద ఉండిపోయాడు. ఈనెల 25న రాత్రి సమయంలో కుమార్ స్వామి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఉదయం వరకూ తిరిగి రాకపోవడంతో చుట్టు ప్రక్కల గాలించారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం కుమార్ స్వామి ఇంటి సమీపంలో ఉన్న తాగునీటి చెర్వులో శవమై తేలాడు. మృతుని మేనమామ సారిక వెంకట శ్రీనివాస్ పిర్యాదు మేరకు పోలీసులు ప్రమాద శాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం అదే చెరువులో మేక శరీర భాగాలు తేలడంతో మృతిని కుటుంబ సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. శనివారం రాత్రి సిగరెట్ తాగడం కోసం చెరువు గట్టుకు వెళ్లిన కుమార్‌స్వామిని మేక మాంసం దొంగిలించడానికి వచ్చాడనే నెపంతో మాంసం విక్రయదారులు మొగ్గ అప్పలరాజు, మొగ్గ సత్తిబాబు(దేవ), మొగ్గ విజయ రాజు, పాక సుందరరావు అనే వ్యక్తులు కొట్టి చంపేసి చెరువులో పడేశారని ఆరోపించారు. మంగళవారం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, కుమార్ స్వామిది ముమ్మాటికీ హత్యేనని, హంతకులను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. గ్రామ సర్పంచ్ కోటిపల్లి రత్నమాల అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ ఘటనపై రాజోలు ఎస్ఐ బి రాజేష్ కుమార్‌ను వివరణ కోరగా మృతుని మేనమామ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - పెద్దాపురం : వాహనం కాలువలో బోల్తా పడిన ఘటన మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. సామర్లకోట వివేక నందా స్కూల్ వ్యాను దివిలి నుంచి వడ్లమూరు మీదుగా సామర్లకోట వరకు విద్యార్థులను తీసుకువచ్చే వాహనం వడ్లమూరు జగనన్న కాలనీకి వెళ్లి విద్యార్థులను తీసుకువస్తుండగా అదుపు తప్పి కాల్వలో బోల్తా పడింది. వ్యాన్‌లో ఏడుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు వెంటనే వారిని రక్షించి విద్యార్థులను వాళ్ల ఇంటికి పంపించే ఏర్పాట్లు చేశారు. ప్రమాద సమయంలో దివిలికి చెందిన రాపాక రాజా వెంకట సాయి ఫణీంద్ర (6వ తరగతి), రాపాక నిత్య (నాల్గవ తరగతి), వడ్లమూరుకు చెందిన కొత్తపల్లి జాన్ అబ్బుజ్ (రెండవ తరగతి), బిక్కిన నిత్య సాయి శ్రీనిధి (ఆరవ తరగతి), బిక్కిన నందు (మూడవ తరగతి). ఏ అవినాష్ (ఆరవ తరగతి), ఎ శ్రీరమ్య (మూడవ తరగతి) లుండగా స్వల్ప గాయాలతో ఇంటిబాట పట్టారు. విషయం తెలుసుకున్న పెద్దాపురం ఎస్ఐ మౌనిక సంఘటనా స్థలానికి చేరుకుని ఘటన తీరుపై ఆరా తీశారు. పాఠశాల యాజమాన్యానికి సమాచారం అందించి ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, రహదారిపై అవగాహన లేకపోవడం ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ఆ కోణంలో పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిషోర్ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర - సామర్లకోట : సమాజంలో చిన్న వయస్సులోనే బాలికలు అత్యాచారాలకు గురవుతున్నారని వీటిపై తల్లితండులకు చిన్నారులకు అవాహన కల్పించేందుకు ప్రభుత్వం కిశోర వికాసం పేరిట ఐసీడీఎస్, మెప్మా, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐసిపిఎస్ పిడి బీ కుమారి పేర్కొన్నారు. సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో కిశోర వికాసం పేరిట బాలికలు చిన్ననాటి నుండి తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు. కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర వాటి గురించి వివరించారు. సిపిడిఓ ఉష, మున్సిపల్ కమీషనర్ శ్రీవిద్య, డిసిపిఓ వెంక ట్రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మంగ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే లక్ష్యం : శ్రీనివాస్

విశాలాంధ్ర - ఆలమూరు : విద్యాభివృద్ధే లక్ష్యంగా పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మెర్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు అనంత శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో మండలంలోని జొన్నాడ గ్రామంలో ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఏఎస్ఐ సూర్య చంద్ర, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ ప్రభ కుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 10వ తరగతికి సంబంధించిన పబ్లిక్ పరీక్షలకు షెడ్యూల్ వచ్చేసిందని, విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ మెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షలలో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండలంలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరుతూ మండల స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిషోర బాలికల వికాసానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - ఆలమూరు : కిషోర బాలికల వ్యక్తిత్వ వికాసానికి స్వయం సహాయక సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ అధికారి గజలక్ష్మి, ఎంపిడిఓ ఏ రాజు అన్నారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కిషోర బాలికల వికాసంపై శిక్షణ జరిగింది. ఆరోగ్య, గ్రామ సచివాలయం, అంగన్వాడీ, విద్యాశాఖ, మండల మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రాజు అధ్యక్షత వహించగా సీడీపీవో గజలక్ష్మి, వైద్యాధికారి డి సువర్చలాదేవి పాల్గొని ప్రసంగిం చారు. ఏఎస్ఎం, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్వాడీ కార్యకర్త, ఉపాధ్యాయుడు, మహిళా పోలీసులు బృందంగా ఏర్పడి గ్రామంలోని ప్రతి ప్రభుత్వ,ప్రైవేటు కళా శాలలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శిం చాలన్నారు. ఎంఈఓలు భమిడిపాటి అప్పాజీ, పీవీ సుబ్బ రాజు, ఏపీఎం ఎం ధనరాజు, సూపర్వైజర్ టివిఎస్ నాగలక్ష్మి, వై అరుంధతి, శ్రమ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ బి నాగేశ్వరి పాల్గొన్నారు.

పీడీసీఎం వైస్ ప్రెసిడెంట్‌గా విద్యానిధి నాయుడు

విశాలాంధ్ర - అమలాపురం : రాజ మహేంద్రవరం ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యంలో జరిగిన నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ ప్రయివేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల జనరల్ బాడీ ఎన్నికల్లో అమలాపురం పట్టణానికి చెందిన విద్యానిధి డిగ్రీ కళాశాల చైర్మన్ ఆకుల బాపన్న నాయుడు, ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. కార్యక్ర మంలో ఆదిత్య శేషారెడ్డి, గంధం నారాయణ రావు, ప్రగతి రాజా, మోడ్రన్ జివి రావు, విద్యానిధి కళాశాలల ప్రిన్సిపాల్స్ సుధీర్ బాబు, సుబ్బారెడ్డి తదితరులు నాయుడును అభినందించారు.

ఘనంగా సంవిధాన్ గౌరవ అభియాన్

విశాలాంధ్ర - ఆలమూరు : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని జొన్నాడ గ్రామంలో మంగళవారం మండల అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి అధ్యక్షతన కొవ్వూరి సీతారామ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కొత్తపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, రాజ్యాంగం రచించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రతీ వ్యక్తి ఆయనను ఆదర్శంగా తీసుకుని రాజ్యాంగానికి కల్పించిన హక్కుల ను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు చింతలపూడి శ్రీనివాస్, కట్టా ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గంటా మనోహర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలతో తమ్మిలేరు కలుషితం

గ్రామస్తుల ఆగ్రహం

విశాలాంధ్ర-చాట్రాయి: తమ్మిలేరు రిజర్వాయర్ ముంపు భూముల్లో నిర్మించిన కోళ్ల ఫారం వల్ల తమ్మిలేరు భూములను ఆక్రమించుకోవడమే కాకుండా వ్యర్థాలను తమ్మిలేరుకు మళ్లించడం వలన నీరు కలుషితం అవుతుందని మంకొల్లు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం చింతలపూడి, చాట్రాయి మండలాల నడుమ మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో జిల్లా కేంద్రమైన ఏలూరు పట్టణం ముంపు నివారణ కోసం నిర్మించిన తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ ముంపు భూములలో చాట్రాయి మండలం పోతనపల్లి పంచాయతీ మంకొల్లు గ్రామంలో నివాస ప్రాంతానికి అతి దగ్గరలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కోళ్ల ఫారం వ్యర్థాలను తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులోకి వదలడం వలన నీరు మొత్తం కలుషితమవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల ఫారం నిర్మాణం సమయంలో పట్టాభూమి నెంబర్లు చూపించి పెద్ద మొత్తంలో తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు భూములను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. మంగళవారం గ్రామ ప్రజలు కోళ్ల ఫారంలోకి వెళ్లి ఆక్రమించుకున్న తమ్మిలేరు భూములు విడగొట్టాలని డిమాండ్ చేశారు.గ్రామానికి అతి దగ్గరలో కోళ్ల ఫారం నిర్మించడం వలన ఈగలు, దోమలు కుట్టి ఇటీవల ఐదారుగురు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి ఉన్నతాధికా రులు జోక్యం చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోళ్లఫారంపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలో ఉన్న తమ్మిలేరు భూములను విడగొట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

హెల్మెట్ ధరించండి.. సురక్షితంగా చేరండి : కలెక్టర్

విశాలాంధ్ర ఏలూరు: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఏలూరులో నిర్వహించిన హెల్మెట్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా బైక్‌లపై వెళ్తుతున్న ద్విచక్ర వాహనదారులను స్వయంగా ఆపి హెల్మెట్ ప్రాముఖ్యాన్ని, ఆవశ్యకతను వివరించి వారికి హెల్మెట్లను అందజేశారు. ఏలూరు కొత్త బస్టాండ్, జూట్ మిల్లు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో హెల్మెట్ లేకుండా బైక్‌లపై వెళ్తుతున్న వారిని గుర్తించి హెల్మెట్ ఆవశ్యకతను వివరిస్తూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యానికి చేరాలని హితవు పలికారు. హెల్మెట్ ధరించడం తలకు భారంగా ఎంతమాత్రం భావించవద్దని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వాహనచోదకుల వివరాలను తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిని మొదట హెచ్చరికతో వదులు తున్నామని ఇకపై ఖచ్చితంగా అపరాధ రుసుం విధించబడుతుం దని హెచ్చరించారు.

వచ్చీరాని వంటలతో....
ప్రజల ప్రాణాలకు ముప్పు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గరిటె పట్టిన వారల్లా వంట మాస్టర్లులా తయారవుతున్నారు. అనుభవం వున్నా లేకున్నా తమకు తెలిసినా తెలియకున్నా ఆరితేరిన వంట మాస్టర్లుగా ఫోజు కొడుతూ బంగారం లాంటి విందు భోజనం తయారు చేస్తామని ప్రజల్ని నమ్మించి వేలకు వేలు గుంజుతూ ఉప్పు కషాయంగా వంటలు చేస్తూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వండించిన వంటల్ని వంట మాస్టర్లుగా చెలామణి అవుతున్న వారు సర్వనాశనం చేస్తున్నారని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. తొలుత సీనియర్ బయట ఇళ్లల్లో జరిగే వంటలనీ చూసి వారికి సహాయకులుగా వస్తున్న వారు రెండు మూడు చోట్ల చూసి వారే వంట మేస్త్రులుగా అవతారం ఎత్తి వివాహాలు పంక్షన్లను పాడు చేస్తున్నారని వీరికి ఎలాంటి శిక్షణ లేకపోయినా ఆరితేరిన వంట మాస్టర్‌లా వండుతూ విందు భోజనం చేద్దామని వస్తున్న వారికి వుడికీ ఉడకని భోజనంతో అతిథుల సహనాన్ని పరీక్షిస్తున్నారని వారు ఆవేదన చెందుతున్నారు. వీరి వచ్చీరాని వంటల వల్ల అతిథుల్ని వంటలు ఎలా వున్నాయని ప్రశ్నించే సాహసాన్ని ఫక్షన్లు ఏర్పాటు చేస్తున్న వారు అడగలేక పోతున్నారు. వివాహాలు ఇతర పంక్షన్లకు వస్తున్న అతిథులు ఏటూ మాట్లాడలేక మౌనంగా అక్కడ నుండి నిష్క్రమణ చేస్తున్నారు. ఎక్కడికక్కడ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వంట మాస్టర్లు చేస్తున్న మోసాలు వల్ల ఎన్నో చోట్ల విందు భోజనాలు పాడయ్యి పంక్షన్లు ఏర్పాటు చేస్తున్న కుటుంబాలు లబోదిబో మంటున్నారు. వీరి అసమర్థత వల్ల బంగారం లాంటి వంటలు పాడై విందులు ఆరగించేందుకు వస్తున్న బంధువులు రుచి పసిలేని వంటలు తినకుండా వెళ్ళిపోతున్నారని వారు ఆందోళన చెందుతున్నారు. దానికి తోడు వంటలు చేసే లైసెన్సు లేకుండానే పుట్టుకొస్తున్న వంట మస్టార్లు మూలంగా జరుగుతున్న నష్టం వర్ణనాతీతం. ఎక్కడ చూసినా వంట రాని వారి చేతి వటం ఎన్నో కుటుంబాల్లో విషాదం మిగులుస్తుంది. పండుగలు, జాతరల్లో బిర్యానీలు, పలావులు తయారు చేస్తూ వుడికి ఉడకని వంటలతో జనాల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న వారి బాగోతాలు మరింత ఇబ్బంది పెడుతున్నాయి. ఈ వంటలు తిని అనేక మంది అనారోగ్యాల పాలవుతున్నారు. కల్తీ ఆహారం తిని అనేక మంది మంచం పడుతున్నా, ఈ కల్తీ ఆహార సెంటర్‌లను కట్టడి చేయాల్సిన ఫుడ్ కంట్రోల్ అధికారులు వారితో కుమ్మక్కై పట్టించుకోక పోవటం వల్ల కల్తీ ఆహారం తయారు చేసి అమ్ముతున్నవారి ఆగడాలు మితిమీరి పోతున్నాయి.

ముగ్గురు చైన్ స్నాచర్ల అరెస్టు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఇటీవల కాళ్ళ పోలీస్ స్టేషన్ పరిధి సీసలి గ్రామంలో ముప్పాళ్ళ నరసింహారావు ఇంటిలో దొంగతనం జరిగిందని ఇచ్చిన ఫిర్యాదుపై కాళ్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ముగ్గురు నిందితులు జొన్నల వెంకటేష్, ఆకురాతి జ్యోష్న దేవి, గొర్రెల కృష్ణలను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. విచారణ చేయగా వారి వద్ద నుండి, 166.5 గ్రాములు బంగారం, 5 మోటార్ సైకిల్, వారి అకౌంట్లో 78000, ఆకురాతి జ్యోతి అకౌంట్లో 1,80,000, మొత్తం రూ. 13,38,000 విలువ గల చోరీ సొత్తు రికవరీ చేసామని మంగళవారం భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు, అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో దొంగతనాలు పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వి. భీమారావు, కాళ్ల ఎస్ఐ ఎస్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (సీడాప్), ఏపిఎస్ఎస్‌డిసి., జిల్లా ఉపాధి శాఖలు సంయుక్తంగా విభిన్న ప్రతిభావంతుల కొరకు వివిధ ప్రయివేటు, కార్పొరేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుటలో భాగంగా బుధవారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్, పెద్ద రైల్వే స్టేషన్ ఎదురుగా, అల్లూరి సీతారామరాజు స్టేడియం వెనుక, ఏలూరులో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డిఆర్ డిఏ పిడి డాక్టర్ ఆర్.విజయరాజు తెలిపారు. ఆసక్తి వున్న విభిన్న ప్రతిభావంతులు ఈ కార్యక్రమానికి హాజరై వారి అర్హతను బట్టి వారికి ఆసక్తి వున్న సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి పొందగలరన్నారు. వివరాలకు 9281097229, 9493482414, 8978524022, 9440042901 ను సంప్రదించాలని కోరారు.

మోసం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య :రఘురామ్

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ ఆరోపించారు. ఆయన మంగళవారం జగ్గంపేటలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇవ్వడం, వాటిని అమలు చేయలేక చేతులెత్తేయడం ఆయనకు పరిపాటి అన్నారు. 2014లో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన చంద్రబాబును నమ్మరని 2024లో పవన్‌ను ముందు పెట్టారన్నారు. అదే పనిగా పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ప్రచారం చేశారని, ఇప్పుడు వాటి అమలు విషయంలో మాత్రం ఆయన చంద్రబాబుని ప్రశ్నించడం లేదన్నారు.